# ప్రెస్ నోట్

నంద్యాల జిల్లా పరిధి లో 8 ఐసిడియస్ ప్రాజెక్ట్ ల పరిధిలో 8 మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు, 1 మినీ కార్యకర్త మరియు 104 అంగన్వాడీ ఆయాలు నియమకమున కై అర్హులైన స్త్రీ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి. అంగన్వాడీ కార్యకర్త పోస్టునకు 10 వ తరగతి పాసై మరియు మినీ అంగన్వాడి కార్యకర్త మరియు అంగన్వాడీ ఆయా పోస్టునకు 7 వ తరగతి పాసు కావలెను. వయస్సు 1.7.2022 నాటికి 21 సం. నిండి 35 సం.లోపు ఉండవలెను.పెళ్లి అయి అదే గ్రామములో నివసించువారై ఉండవలెను. నియామకముల లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడుతుంది. ఖాళీల వివరాలకు సంభందిత సి. డి. పి. ఒ కార్యాలయములో సంప్రదించవలెను మరియు వారి కార్యాలయము నోటిస్ బోర్డు నందు చూసుకోగలరు. మరిన్ని విషయాలకు, పూర్తి నోటిఫికేషన్ కొరకు సంబంధిత సి. డి.పి. ఒ / జిలా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాదికారతా అధికారి, నంద్యాల వారి కార్యాలయాలను సంప్రదించవచ్చును. పూర్తి వివరములకు http://nandyal.ap.gov.in/ ను పరిశీలించ గలరు. దరఖాస్తు వెంట ధృవ పత్రములు జిరాక్స్ కాపీలను (సెల్ఫ్ అట్టెస్టేషన్ చేయవలెను) జత పరచి సంబంధిత సి. డి. పి. ఒ కార్యాలయమునకు 30.8.2022 నుండి 8.9.2022 సాయంత్రము 5.00 గంటల లోపల కార్యాలయము పనిదినాలలో సమర్పించవలెను.

(వి.లీలావతి)
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి
మరియు సాధికారత అధికారిణి,
నంద్యాల జిల్లా.

(డా.మనజీర్ జిలాని సామూన్)
జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్,
జిల్లా ఎంపిక కమిటీ, నంద్యాల

వి. లీలావతి 29/8/22

జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి,
నంద్యాల జిల్లా.

29/8

1. **విద్యార్హతలు:** మెయిన్ అంగన్వాడీ కార్యకర్తలు పోస్టునకు పదవ తరగతి పాసై ఉండవలెను.
2. మినీ కార్యకర్త మరియు అంగన్వాడీ ఆయాలు ఏడవ తరగతి పాసై ఉండవలయను.
3. వయస్సు: తేదీ 01.07.2022 నాటికి 21 సం. లు నిండి 35 సం. ల లోపు ఉండవలెను.
4. అభ్యర్థులు పెళ్లి అయి, అదే గ్రామములో నివసించే వారై ఉండవలెను. మరియు పట్టణ పరిధిలోఅభ్యర్థులు అంగన్వాడీ కేంద్రం ఉన్న వార్డు పరిధిలో ఉండవలెను.
5. అభ్యర్థులు వారి ఏరియా కు సంబందించిన సి. డి. పి. ఒ కార్యాలయములో దరఖాస్తు సమర్పించి రశీదు పొందవలెను
6. బయోడేటా వివరములు వ్రాసి ఫోటో అతికించవలెను
7. ప్రభుత్వము వారి ఉత్తర్వులు మేరకు వారికి గౌరవ వేతనము ఇవ్వబడుతుంది.
8. నియామకముల లో రూల్ ఆఫ్ రిజర్వేషన్ పాటించబడుతుంది.

**జతపరచవలసిన ధృవ పత్రములు**:- 1. విద్యార్హత 2. కులము. 3. పుట్టిన తేదీ 4. నివాస ధృవపత్రము (తాహాశీల్దారు చే జారీ చేయ బడినది.) 4. ఆధార్.

దరఖాస్తు వెంట ధృవ పత్రములు జిరాక్స్ కాపీలను (సెల్ఫ్ అట్టె స్టేషన్ చేయవలెను) జత పరచి సంబంధిత సి.డి.పి.ఒ కార్యాలయమునకు తేదీ: 30.8.22 నుండి 8.9.22 సాయంత్రము 5.00 గంటల లోపల సమర్పించవలెను.

గమనిక: 1. ఖాళీల వివరాలకు సంబంధిత సి. డి. పి. ఒ కార్యాలయములో సంప్రదించవలెను

2. స్వల్ప మార్పులు చేర్పులు ఉండవచ్చు

3. మరిన్ని విషయాలకు సంబంధిత సి. డి.పి. ఒ వారి కార్యాలయాలను సంప్రదించవచ్చును

4.నంద్యాల జిల్లా web సైట్ http://nandyal.ap.gov.in/నందు చూసుకోగలరు.

ఈ నోటిఫికేషన్ ను ఏ సమయములోనైనా రద్దు చేయు అధికారం ఈ క్రింద సంతకము దారులకు కలదు.

(వి.లీలావతి)
జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి
మరియు సాధికారత అధికారిణి,
నంద్యాల జిల్లా.

(డా.మనజీర్ జిలాని సామూన్)
జిల్లా కలెక్టర్ మరియు ఛైర్మన్,
జిల్లా ఎంపిక కమిటీ, నంద్యాల

వి. లీలావతి 29/8/22

జిల్లా స్త్రీ మరియు శిశు అభివృద్ధి మరియు సాధికారత అధికారిణి,
నంద్యాల జిల్లా.

29/8